నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | అక్టోబర్ 14, 2024 | www.navatelangana.com

ఎస్సారెస్పీకి ఇప్పటి వరకు 257 టీఎంసీల నీటి రాక

- దిగువకు 172 టీఎంసీల నీటి విడుదల



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీకి ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి ఆదివారం వరకు ఎగువ ప్రాంతాల నుంచి మొత్తం 246.025 టీఎంసీల నీరు వచ్చి చేరినట్టు అధికారులు తెలిపారు. కాగా దిగువకు మొత్తంగా 172.924 టీఎంసీల నీటిని విడుదల చేశారు. సెప్టెంబర్ నెలలో వచ్చిన భారీ వరదలకు ప్రాజెక్టుకు భారీ వరదనీరు వచ్చి చేరడంతో ఏకంగా 41 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన విషయం విదితమే. కాగా ప్రస్తుతం 3590 క్యూసెక్కుల నీరు వచ్చి చేరగా.. వరద కాలువతో పాటు సరస్వతి కాలువకు, మిషన్ భగీరథకు అంతేస్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు 80.5 టీఎంసీలు కాగా అంతేస్థాయిలో నీరు నిల్వ ఉంది.

నిండుకుండలా నిజాంసాగర్



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఉమ్మడి జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీరు నిల్వ ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో నిజాంసాగర్ ఇన్‌ఫ్లో లేక వెలవెలబోయింది. అయితే సెప్టెంబర్ నెలలో కురిసిన భారీవర్షాలకు సింగూర్ ప్రాజెక్టు నిండటంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో నిజాంసాగర్‌కు వరద నీరు పోటెత్తింది. దీంతో పూర్తిస్థాయి నీటి మట్టానికి నీరు చేరింది. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి 3000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు(17.802 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 1404.92 అడుగుల(17.687 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

మాటల తూటాలు

- కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు
- బాల్కొండ నియోజకవర్గంలో నాయకుల మధ్య పెరుగుతున్న కలహాలు
- బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెట్టుకుంటున్న వైనం
- నివ్వెరపోతున్న కార్యకర్తలు
- స్థానికసంస్థల ఎన్నికల ముందు.. పార్టీలో లుకలుకలు





ఈరవత్రి అనిల్



ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్

బాల్కొండ నియోజకవర్గంలో.. కాంగ్రెస్ పార్టీలో నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రూపు తగాదాలు ఒక్కసారిగా రచ్చకెక్కాయి. ఈరవత్రి అనిల్, ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. అధికారంలో లేకున్నా.. పదేండ్ల పాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చామని, మున్ముందు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని కష్టపడ్డ వారికే పదవులు ఇస్తామని.. మధ్యలో వచ్చిన నాయకులు తగాదాలు సృష్టించొద్దని ఓ కార్యక్రమంలో ఈరవత్రి అనిల్ మాట్లాడారు. కాగా దీనికి ముత్యాల సునిల్‌కుమార్ కౌంటర్ ఇస్తూ అమ్ముడు పోయే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాళ్ళ స్వార్థం కోసం, వాళ్ల సంపాదన కోసం కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తారని, వాళ్ల చరిత్ర అదే అని, కార్యకర్తల కష్టాన్ని అమ్ముకునేవాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. కాగా ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో పార్టీలోని గ్రూపు తగాదాలు రచ్చకెక్కాయి. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గంలో ఇద్దరు నాయకుల మధ్య అంతర్యుద్ధం మొదలైంది. ఒకే వేదికపై నువ్వా.. నేనా అన్నట్లుగా మాటల యుద్ధం కొనసాగింది. అది కూడా పార్టీ సీనియర్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడి వేదికపై ఉన్నా.. నాయకుల మాటలు వింటూ ప్రేక్షక పాత్ర వహించడం గమనార్హం. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిలు వేదికపై మాట్లాడిన మాటలు ఇప్పుడు పలు సోషల్ మీడియా గ్రూపులలో చక్కర్లు కొడుతున్నాయి. నువ్వా... నేనా అన్నట్లుగా ఇరు నాయకుల అనుచరులు పోటీపడి మరి వాట్సాప్ స్టేటస్‌లుగాను, ఫేస్‌బుక్ పోస్టులుగాను తమదైన శైలిలో తమ నాయకుడు అంటే తమ నాయకుడు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.

పార్టీకోసం కష్టపడ్డవారిని

మార్కెట్‌కమిటీ ప్రమాణస్వీకారోత్సవ సభలో ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారం లేకున్నా పార్టీ జెండా మోస్తూ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకే పదవులు, పనులు అని, వారి కష్టార్జితం తోటి మాకు ఈ పదవులు వచ్చాయని సభాముఖంగా తెలిపారు. ఓ నాయకుడు ఫేస్‌బుక్ వేదికగా ఉచితంగా మొరం తరలించుకోవచ్చని పోస్ట్ పెట్టడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళు పనులు చేసుకుంటే వాళ్లకు సహకరించకుండా గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు కంప్లైంట్ చేసుకుంటే చూస్తూ అస్సలు ఊరుకోనని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏ నాయకుడైనా పార్టీ కోసం కష్టపడ్డ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన తన దృష్టికి తీసుకురావాలని, కాంగ్రెస్ పార్టీలో కానీ కాంగ్రెస్ పార్టీ సభలలో కానీ పాల్గొనకుండా చేస్తానని ముత్యాల సునీల్‌కుమార్‌ను పరోక్షంగా అనిల్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మండలానికి పదిమంది నాయకులు లేరని ఆ నాయకుడు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇటీవల పార్టీలోకి వచ్చినా.. ఆ నాయకుడికి దాదాపు 65 వేల ఓట్లు ఎలా వచ్చాయని అన్నారు. ఇకనైనా గ్రూపు రాజకీయాలు మాని పార్టీ కోసం పని చేయాలని హితవు పలికారు.

కార్యకర్తల కష్టాన్ని అమ్ముకునే వారితో జాగ్రత్తం : ముత్యాల

ఈ నేపథ్యంలో మరో సభలో ముత్యాల సునీల్‌కుమార్ తనదైన శైలీలో స్పందించారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నా, ఎక్కడ కూడా లాభాపేక్ష లేకుండా ఎవ్వరికీ చేయి చాపలే.. ఎవరిని కించపరచలేదని, ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా అని ఒక్కరిని రూపాయి ఖర్చు పెట్టనివ్వలేదని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తానే భరించినట్టు తెలిపారు. అమ్ముడు పోయినోళ్లు వైషమ్యాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు, వాళ్ళ స్వార్థం కోసం, వాళ్ల సంపాదన కోసం కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తారని, వాళ్ళ చరిత్ర అదే అని ఎద్దేవ చేశారు. కార్యకర్తల కష్టాన్ని అమ్ముకునేవాళ్ళతో జాగ్రత్తగా ఉండాలంటూ హితవు పలికారు. పార్టీని, కార్యకర్తలను తలెత్తుకొని నిలబడేలా చేస్తున్నా అని, తన వెంట నిలబడాలని, తమకు స్పూర్తి ముఖ్యమంత్రి రేవంత్ అని, కార్యకర్తల సహకారం ఉంటే చాలు ఇంకా ఏ నాయకుడి అవసరం లేదన్నట్టుగా ప్రసంగం ముగించారు.

స్థానికసమరం ముందే విభేదాలు

రానున్న స్థానిక ఎన్నికల కోసం పార్టీలో ఇప్పటి నుంచే గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. నా అనుచరుడు.. నీ అనుచరుడు అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. బాల్కొండలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదని పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకే భవిష్యత్తులో టికెట్లు పదవులు లభిస్తాయని ఈరవత్రి అనిల్ చెప్పడం తో మరో గ్రూపు వాళ్ల షాక్ కు గురయ్యారు. ఏది ఏమైనా వీరి మధ్య నడుస్తున్న అంతర్యుద్ధం, 10 సంవత్సరాల తర్వాత వచ్చిన అధికారం స్థానిక ఎన్నికలపై ప్రభావం ఎలా ఉండబోతుందోనని అటు పార్టీ నాయకులు.. ఇటు కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఏ నాయకుడి వద్దకు వెళ్తే తమ పనులు జరుగుతాయోనని అంతుపట్టని పరిస్థితి నెలకొంది. ఈ ఇద్దరి నాయకుల మధ్య అంతర్యుద్ధం రానున్న రోజుల్లో ఏ స్థాయికి చేరుతుందో వేచి చూడాల్సిందే.



బావిలో నుంచి శ్రీనివాస్‌రెడ్డి మృతదేహం బయటకు తీస్తున్న స్థానికులు

ఇద్దరు పిల్లలను తోసి బావిలోకి దూకి తండ్రి ఆత్మహత్య

- పండుగపూట విషాదం
- తాడ్వాయి మండలం నందివాడలో ఘటన
- కుటుంబ కలహాలతో..?

నవతెలంగాణ-తాడ్వాయి (లింగంపేట్)



కలహాలు.. ఆ కుటుంబంలో తీరని విషాదం నింపింది. అభం శుభం ఎరగని పిల్లలను బావిలో తోసి వారి తండ్రి సైతం బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడలో ఆదివారం వెలుగుజూసిన ఈ ఘటన తీవ్ర విషాదం నింపింది. పోలీసులు, గ్రామస్తుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మబాద్ మండలం నాయ్‌గావ్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి(37).. తాడ్వాయి మండలం నందివాడకు చెందిన అపర్ణను పదేండ్ల క్రితం పెండ్లి చేసుకొని ఇల్లరికం వచ్చాడు. వీరికి ఇద్దరు కొడుకులు విగ్నేష్ (6), అరవింద్ (4) ఉన్నారు. కాగా దసరా వేడుకల్లో భాగంగా బంగారం పంచుతానని శనివారం సాయంత్రం 7 గంటల సమయంలో పిల్లలను తీసుకొని బయటకు వెళ్లాడు. అయితే ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. కాగా ఆదివారం ఉదయం గ్రామసమీపంలోని ఓ వ్యవసాయ బావిలో ఇద్దరు చిన్నారుల మృతదేహాలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబీకులు వచ్చి చూడగా.. విగ్నేష్, అరవింద్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌రెడ్డికూడా అదే బావిలో దూకిఆత్మహత్య చేసుకున్నాడు.

వివరాలు మెయిన్‌లో..



శ్రీనివాస్‌రెడ్డి



విగ్నేష్, అరవింద్(ఫైల్)



ఘటనా స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతున్న డీఎస్పీ, పోలీసులు

కార్మికుల ఖాతాల్లోకి వేతనాలు

- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్
- హర్షం వ్యక్తం చేసిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రావట్లేదని ఈ నెల 10వ తేదీనా గురువారం 'పండుగ వేళ.. జేబు ఖాళీ' శీర్షికతో నవతెలంగాణ ప్రచురించిన కథనానికి జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. జిల్లాలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పనులు చేసే మల్టీపర్పస్ వర్కర్లకు ఐదు కోట్ల మేర ఆగస్టు వరకు వేతనాలను శుక్రవారం రాత్రి వరకు చెల్లింపులు చేసినట్టు జిల్లా పంచాయతీ ఇన్‌చార్జి అధికారి శ్రీనివాస్ తెలిపారు.

నిజామాబాద్ జిల్లాలోనే 2 వేల పైచిలుకు ఉన్న మల్టీపర్పస్ వర్కర్లకు ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన నివేదిక ఆధారంగానే రెండు నెలల నుండి మొదలుకొని ఏడాది పాటు దాదాపు 5 కోట్ల మేర వేతనాలను చెల్లించినట్లు నవతెలంగాణకు వివరించారు. శుక్రవారం రోజునే పంచాయతీలలో పనులు చేసే మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలను వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.

ఆయా గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ఐదో తేదీనే ప్రభుత్వం ఫైనాన్స్ గ్రాంట్‌ను ఆయా గ్రామపంచాయతీలకు విడుదల చేసింది. ఆ నిధుల నుండి ఇతర అవసరాలకు వాడకుండా ముందస్తుగా గ్రామపంచాయతీలలో పనులు చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు మాత్రమే రెండు నెలల నుండి మొదలుకొని పది, పదిహేను నెలల వరకు వేతనాలు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. దానిలో భాగంగానే మండల కేంద్రాల నుంచి 5వ తేదీన వేతనాల కోసం చెక్కులను సిద్ధం చేసి ఎస్టీవోలో జమ చేశారు.

నవతెలంగాణలో కథనం ప్రచురితం కావడంతో దసరాకు ఒకరోజు ముందుగానే తమకు వేతనాలు అందడంతో సంతోషంగా పండగను నిర్వహించుకున్నట్టు పలువురు కార్మికులు నవతెలంగాణకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న వేతనాలు కూడా పూర్తిగా చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే మాదిరిగానే తమకు కూడా నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లించే విధంగా చూడాలని మల్టీపర్పస్ వర్కర్లు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు.

బోధన్‌లో కత్తిపోట్ల కలకలం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని కత్తిపోట్ల కలకలం రేపింది. గాంధీనగర్‌లో శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. గాంధీనగర్ కాలనీకి చెందిన యువకులు ఓ చోట గూమిగూడి మాట్లాడుకుంటూ కూర్చోగా అటువైపుగా వెళుతున్న మరో ఆ యువకులు తననే ఉద్దేశించే మాట్లాడుతున్నారన్న అనుమానంతో వీరిరువురిపై కత్తితో దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు ఎంత వారించినా వినకుండా ముగ్గురిపై దాడికి ఎగబడ్డాడు. ఈ దాడిలో యువకులతో పాటు వారి కుటుంబీకులు సైతం గాయపడినట్లు సమాచారం. గాయాలైన వారిని స్థానికులు హుటాహుటిన బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చివరి వరకు ప్రజల కోసం పరితపించిన వ్యక్తి ప్రొ.సాయిబాబా

- సంతాపం ప్రకటించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసిన సాయిబాబా ఇటీవలన అనారోగ్యానికి మరణించగా.. ఆయనకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆదివారం సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా పేద కుటుంబంలో జన్మించారని, వైకల్యం ఉన్నప్పటికీ ఉన్నత చదువులు చదివి ప్రెఫెసర్ స్థాయికి ఎదిగారని అన్నారు. వ్యవస్థలో ఉన్న లోపాలను ఎప్పటికప్పుడూ ఎత్తిచూపుతూ ప్రజా పరిపాలన కావాలని ఈ వ్యవస్థ మారాలని అనేక వ్యాసాలను ఉపన్యాసాలను చేసినట్టు తెలిపారు. చివరి వరకు ప్రజల కోసం పరితపించిన వ్యక్తి సాయిబాబా అని కొనియాడారు. అటవీప్రాంతంలో ఉండే గిరిజనులు, ఆదివాసుల హక్కులు కోసం ప్రశ్నిస్తే.. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని కేసు బనాయించి పదేండ్లపాటు జైలులో బంధించారని తెలిపారు. ఆయన ఆలోచనలను, మేధస్సును నాలుగు గోడల మధ్య బంధీ చేశారని, దీంతో ఆయనకు ఆరోగ్య సమస్యలను వచ్చాయని తెలిపారు. అయితే బాంబే హైకోర్టు ఈ ఏడాది మార్చి 5న ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటిస్తూ విడుదల చేసిందని గుర్తు చేశారు. కానీ పదేండ్ల పాటు అక్రమంగా జైలులో బంధించడంతో ఆయన ఆరోగ్యం క్షిణించిందని, ఆయన మరణానికి ఈ రాజ్యం జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. సాయిబాబా మృతికి సీపీఐ(ఎం) జిల్లా వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప తదితరులు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఘనంగా దేవి శోభాయాత్ర

నవతెలంగాణ-నిజామాబాద్/బోధన్



తొమ్మిదిరోజుల పాటు పూజలందు కున్న దుర్గమాత ప్రతిమలను మండప నిర్వహకులు ఆదివారం నిమ జ్జనం చేశారు. వాహనాలను ముస్తాబు చేసి ప్రత్యేకంగా అలకరించి విగ్రహాలతో శోభయాత్రయత నిర్వహించారు. మహిళలు కోలాటాలు, నృత్యాలు అలరించాయి.

బోధన్ ఏకచక్రేశ్వర ఆలయంలో సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవికి సబ్ కలెక్టర్ వికాస్ మహతో దంపతులు, పట్టణ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథానికి పూజలు నిర్వహించి శోభాయాత్ర ప్రారంభించారు. అలాగే సాలూర, తగ్గెల్లి, కల్దుర్కి, నాగన్‌పల్లి, ఊటపల్లి గ్రామాల్లో దుర్గాదేవికి సాంప్రదాయంగా పూజలు నిర్వహించి శోభాయాత్ర నిర్వహించారు. తగ్గెల్లి, సాలూర గ్రామాలలో మహిళలు కోలాటమాడుతూ శోభాయామానంగా తరలివెళ్లారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ అంకు సంధ్య, కౌన్సిలర్ శరత్ రెడ్డి, యూడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ, తహసీల్దార్ విఠల్, ఏసీపీ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దాము పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

అట్టహాసంగా దసరా వేడుకలు

- జమ్మి ఆకులు బంగారంగా ఇస్తూ శుభాకాంక్షలు చెప్పకున్న బంధువులు, స్నేహితులు, నాయకులు
- వాహనాలకు, పనిముట్లకు పూజలు

నవతెలంగాణ-నిజామాబాద్/కంఠేశ్వర్

దసరా వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రజలు, వ్యాపారులు తమ వాహన, వ్యాపార పనిముట్లకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ.. కొత్త దుస్తులు దరించి గ్రామాల్లో జమ్మి చెట్ల వద్దకు వెళ్లి ఆకును తెంపుకొని పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పట్టణాల్లో జమ్మి ఆకులను కొనుగోలు చేసి ఆలయాలకు వెళ్లి పూజలు చేసి బంధువులును, స్నేహితులను కలుస్తూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యటు చేపట్టారు.



దసరా వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి..

కాగా విజయదశమి పర్వదినం సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన "రావణదహన" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ఆయన వెంట ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోచారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమా నికి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి వీక్షించారు.



దసరా వేడుకల్లో పోలీసులు, సిబ్బంది



సీపీ కార్యాలయంలో ఆయుధ పూజలో సీపీ

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజా

కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో దసరా పండుగ పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయుధ పూజ, వాహనాలకు పూజా, బి.డి టీమ్ సామాగ్రికి పూజా కార్యాక్రమాన్ని నిర్వహించినట్టు సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ తెలిపారు. ఆయుదాల పని తీరు, వాహనాల పనితీరును స్వయంగా పోలీస్ కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దసరా అందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వర్ రావు, అదనపు డిసిపి (ఎఆర్) శంకర్ నాయక్, అదనపు డిసిపి (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, ఆర్మడ్ రిజర్వు ఎసిపి నాగయ్య స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, రిజర్వు ఇన్స్పెక్టర్‌లు,

విలేకరులు కావలెను

నవతెలంగాణ

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి, సామాజిక స్పృహతో స్పందించే ఉత్సాహం.. అవినీతి, అక్రమాలను వెలికితీసే ధైర్యం, ప్రశ్నించేతత్వం, ప్రజాసమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా..? ఆ అవకాశాన్ని 'నవతెలంగాణ' కల్పిస్తోంది. ఖాళీ మండలాల్లో భర్తీకి ఆహ్వానిస్తోంది

ఖాళీ మండలాలు

నిజామాబాద్ జిల్లా

నిజామాబాద్‌టౌన్, బోధన్ టౌన్, భీంగల్, వేల్పూర్, రుద్రూర్, ఆలూర్, డొంకేశ్వర్

కామారెడ్డి జిల్లా

కామారెడ్డి టౌన్, బాన్సువాడ, బీర్కూర్, రాజంపేట్, మాచారెడ్డి, పాల్వంచ, తాడ్వాయి, జుక్కల్

నవతెలంగాణ బుక్‌హౌజ్‌లో పనిచేసేందుకు ఇన్‌చార్జి కావలెను

అడ్రస్ : నవతెలంగాణ దినపత్రిక కార్యాలయం సుభాష్‌నగర్. ఎస్‌బిఐ పక్కన, నిజామాబాద్.

సంప్రదించాల్సిన నెంబర్లు :
94945 73764, 94900 99408

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | అక్టోబర్ 14, 2024 | www.navatelangana.com

దుర్గామాత పూజల్లో ముస్లిం కుటుంబం

● మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారంటూ పలువురి ప్రశంస

నవతెలంగాణ -ఆర్మూర్



పూజలు చేసిన మహ్మద్ సాజీద్ కుటుంబసభ్యులు

పట్టణంలోని మామిడిపల్లికి చెందిన ముస్లిం సోదరుడు మహ్మద్ సాజీద్ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. గత పది రోజులుగా వీడీసి సభ్యుడిగా దేవి వద్ద జరిగిన పూజ, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆదివారం కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లు ఆకుల రాము, కవిత కాశీరాం, మేడిదాల సంగీత రవి గౌడు, విడిసి ప్రతినిధులు , స్థానికులు, అభినందించారు.

నగరంలో చైన్‌స్నాచింగ్

మూడు తులాల పుస్తెలతాడు అపహరణ


నవతెలంగాణ-కంఠేశ్వర్

నడుచుకుంటు వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆదివారం ఉదయం నగరంలోని వినాయక్ నగర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. శ్రీనగర్ కాలనీకి చెందిన అంజలి నడుచుకుంటు వెళ్తుండగా వినాయక్ నగర్ లోని గ్రీన్ బకెట్ బిర్యాని పాయింట్ (పెట్రోల్ బంక్) ముందు బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు 3 తులాల బంగారు గొలుసును ఆమె మెడలో నుంచి లాక్కొని పారిపోయారు. దీంతో ఆమె 4వ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. చోరికి గురైన ప్రాంతంలో సీసీ టివి పుటేజీలను పోలీసులు పరిశీలించారు. ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు ఉన్నట్టు బాధితురాలు తెలిపిన సమాచారం ప్రకారం పాత నేరస్తులు ఎవరైన ఈ చోరికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాల్గవ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపారు.

తెలుగు జర్నలిజంలో వేగుచుక్క జిఎస్.వరదాచారి

● రేపు జయంతి

నవతెలంగాణ-ఆర్మూర్



పాత్రికేయ కురవృద్ధుడు, తెలుగు జర్నలిజంపై ఆయన వేసిన ముద్ర పాత్రికేయ వృత్తికి ఆయన చేసిన సేవ చిరస్మరణీయం. గోవర్ధన సుందర (జిఎస్) వరదాచారి ఈనెల 15 మంగళవారం జయంతి సందర్భంగా నవతెలంగాణ కథనం...

స్వస్థలం ఆర్మూర్..

జిల్లాలోని ఆర్మూర్ స్వస్థలానికి చెందిన వరద చారి 1932 అక్టోబర్ 15న జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పీజీ డిప్లమా ఇన్ జర్నలిజం, ఎల్ఎల్‌బి వరకు చదివిన ఆయన 1948లో ఆంధ్ర జనతా పత్రికతో పాత్రికేయ రంగంలోకి అడుగుపెట్టారు. పలు దినపత్రికలలో వివిధ హోదాలలో పనిచేసి, ఓ ప్రముఖ దినపత్రికలో సహాయ సంపాదకునిగా 1988లో ఉద్యోగ విరమణ చేశారు. పలు వర్సిటీల, ప్రెస్ అకాడమీ నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాత్రికేయులకు పాఠాలు బోధించారు. తెలుగు భాషోద్యమ సమైక్య అధ్యక్షునిగా తెలుగు భాష ఉన్నతికి పాటుపడ్డారు. తెలుగు యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఎన్నో అవార్డులు పురస్కారాలు పొందారు. ఇలాగేనా రాయడం?. దిద్దుబాటు నార్ల వెంకటేశ్వరరావు మన పాత్రికేయ వెలుగులు... జ్ఞాపకాల వరద ...తదితర పుస్తకాలు రాశారు..

తెలంగాణ తీరు తెన్నులపై..

మారుతున్న అవసరాలకు అనుగుణంగా వరదచారి 75 ఏళ్ల వయసులో కంప్యూటర్ మీద టైపు చేయడం నేర్చుకొని అనేక పుస్తకాలు రాశారు. ఆయన గ్రహణశక్తి, ధారణ శక్తి అసాధారణం. నేర్చుకోవాలని తాపత్రయానికి ఆయనకు వయస్సు అడ్డంకి కాలేదు. తెలంగాణ తీరుతెన్నులపై ఆయన రాసిన జ్ఞాపకాల వరద పుస్తకం అద్దం పడుతుంది. సంపాదకుని లేఖలు శీర్షిక కింద ప్రచురించాలని కృష్ణ పత్రిక సంపాదకుడు కాసా సుబ్బారావుకు పోస్టులో పంపించగా, కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ఆయన రూమ్ మెంట్ స్వతంత్ర పత్రిక తెచ్చి ఇందులో నీ వ్యాసం పడిందని చెప్పాడు. వరదాచారి రచనా శైలి నచ్చిన సుబ్బారావు ఆ రచనను ఎదుగు బుదుగు లేని తెలుగు భాష అనే శీర్షిక పెట్టి 1955 ఆగస్టు 20న కృష్ణ పత్రికలో ప్రచురించారు. 1962 లో జరిగిన ఇండియా చైనా యుద్ధం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఆయన తన జ్ఞాపకాల వరద పుస్తకంలో అక్షరబద్ధం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రెస్ అకాడమీ శిక్షణ తరగతుల్లో పత్రికల భాష అంశంపై శిక్షణ ఇచ్చారు. వయోధిక పాత్రికేయ సంఘానికి వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేశారు.

వార్త పవిత్రం.... వాక్య మీ ఇష్టం..

వార్త పవిత్రం.. వాక్య మీ ఇష్టం ..అనే నానుడి జర్నలిజంలో ఉన్నది. వార్త ఆధారంగా చేసే వాక్యాలు సాహితికంగా తార్కికంగా ఉండాలని వరదాచారి కోరుకునేవారు. పార్లమెంటులో పత్రికలలో అలా జరగడం లేదన్నది ఆయన భావన. తెలుగు పాఠకులకు చక్కని రచనలు అందించిన వరదాచారి తన సుదీర్ఘ అనుభవాలను అక్షరబద్ధం చేసి 92 సంవత్సరాల వయసులో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నవంబర్ 3, 2022 సంవత్సరం మృతి చెందారు. నాలుగు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా జర్నలిజం రంగానికి సేవలందించిన వరదాచారి స్వస్థలం ఆర్మూర్.

ప్రజల సమస్యలు వెలికి తీయాలి..
డాక్టర్ అమృతలత, రచయిత్రి.విజయ్ విద్యాసంస్థల అభినేత్రి ఆర్మూర్



ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రజల సమస్యల పరిష్కారానికి నేడు పత్రికలు కృషి చేయాలి. వరదాచారి భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలుగు పాత్రికేయ ప్రపంచంలో సజీవంగా ఉన్నారు.

నూతన పిపిని కలిసిన మాజీ ఎంపీపీ



పిపిని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ సారికరెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

ధర్పల్లికి చెందిన పీసు రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వ న్యాయవాదిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం మాజీ ఎంపిపి నల్ల సారిక హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అలాగే దసరా శుభాకాకంక్షలు తెలిపారు. వారివెంట సీనియర్ జర్నలిస్టు మంచికంటి నరేందర్, నాయకులు బూర్గుల మహిపాల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్ తదితరులు ఉన్నారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతులు ప్రధానం

● మొదటి బహుమతి ఎలక్ట్రికల్ స్కూటీ అందజేత



లక్కీ డ్రా విజేతకు బహుమతిగా స్కూటీని అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కొన సముందర్ నవదుర్గ ఉత్సవ మండలి వద్ద నిర్వహించిన లక్కీ డ్రా లో విజేతలకు ఆదివారం బహుమతులను ప్రయాణం చేశారు. లక్కీ డ్రా లో భాగంగా మొదటి బహుమతి గెలుపొందిన భీంగల్‌కు చెందిన లింబగిరి శ్రేయాన్స్‌కు ఎలక్ట్రికల్ స్కూటిని నవదుర్గ ఉత్సవ మండలి సభ్యులు అందజేశారు. రెండవ బహుమతి గెలుపొందిన ఇరగ దింఢ్ల రవి, కల్ల లక్ష్మీతులకు అర తులం బంగారాన్ని అందజేశారు. అదేవిధంగా కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్న మరో 26 మందికి కూడా గ్యాస్ స్టవ్, మినీ కుక్కర్లు, హెల్మెట్లు, కూల్ వాటర్ బాటిల్స్, తదితర బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నవదుర్గ ఉత్సవ మండలి సభ్యులు దుంపల నరేష్, సబ్బని సాగర్, కంతి నవీన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో అలాయ్ బలాయ్



అలాయ్ బలాయ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

దసరా పండుగ సందర్భంగా స్వగ్రామం వేల్పూర్‌లో రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన పార్టీ శ్రేణుకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ పలకరింపుతో నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శబరిమలైకి మహా పాదయాత్ర

నవతెలంగాణ-ఏర్గట్ల



పాదయాత్ర నిర్వహిస్తున్న స్వాములు

మండలకేంద్రానికి చెందిన స్వాములు బర్మ నరేష్, బంజ రాజు ఆదివారం ఏర్గట్ల నుండి శబరిమలై వరకు మహా పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ... డిసెంబర్ 2 వరకు కేరళలోని శబరిమలై పుణ్యక్షేత్రం చేరాలని ప్రణాళిక చేసుకున్నామని తెలిపారు. స్వాముల మహా పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

ఇందూరు తిరుమల క్షేత్రంలో దసరా వేడుకలు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో గల ఇందూరు తిరుమల క్షేత్రంలో దసర వేడుకలను ఘనంగా నిర్వహించారు. దసరా వేడుకల్లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, సోదరులు శిరీష్, సినీ హీరో ఆశిష్ శమీ పూజలో పాల్గొన్నారు. వేద పండితుల మధ్య శమీ వృక్షానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరసింహారెడ్డి, బలగం సినీ నిర్మాత హర్షిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న దిల్‌రాజు

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తా

● ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణ సర్వ సమాజ్ నిర్వహించిన వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ రథోత్సవం జెండా బాలాజీ మందిరం నుండి ప్రారంభమై అశోక్ నగర్, కింది బజార్ ద్వారా జంబియన్ మాన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను పక్కకు పెట్టి ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని, ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. గతంలో పట్టణానికి రేవంత్ రెడ్డి వచ్చి రైతు దీక్షలో పాల్గొన్న తర్వాత పిసిసి అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించారని, రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి , పెర్కిట్ ల కు చెందిన ప్రజల సైతం పాల్గొన్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఎమ్మెల్యేకు పలువురి దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని అర్గుల్ సింగిల్ విండో చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ కేత్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. విజయదశమి పురస్కరించుకుని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జక్రంపల్లి మాజీ ఎంపిటిసి రూపాల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జై డి మల్లేష్, డిష్ రాజు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ని కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ శాలువాతో సన్మానిస్తూ పూల బొకేలు అందించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ చింతలూరు గ్రామ ప్రజలు సన్మానించారు. నాయకులు జలంధర్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి క్యాంపు కార్యాలంలో జక్రాన్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ దంపతులు శనివారం దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నర్సారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మాజీ వార్డ్ సభ్యుడు మాడవెరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సాయం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన బోరిగం గంగాధర్, పత్రి రాజేశ్వర్‌లు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇరువురిది నిరుపేద కుటుంబం కావడం వల్ల వారి కుటుంబానికి అండగా ఉండేందుకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని పంపించారు. బోరిగం గంగాధర్ కుటుంబానికి రూ.5వేలు, పత్రి రాజేశ్వర్ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రఫీ, రేవతి గంగాధర్, గోపిడి లింగారెడ్డి, కుందేటి శ్రీనివాస్, ఏనుగు మనోహర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

● మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర ప్రజలకు మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ నగర ప్రజలు కుటుంబ సభ్యులతో దసరా పండుగను సంతోషంగా గడుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అమ్మవారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ క్షేత్రంలో జమ్మి చెట్టుకు సోదరుడు మహేష్ బిగాల కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అన్నం పెట్టే రైతన్నకు పాడి పంటలు పండి సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

యంచ బీజాక్షర క్షేత్రంలో సినీ నిర్మాత దిల్ రాజు



పూజలు చేస్తున్న దిల్‌రాజు దంపతులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ గ్రామ శివారులో నూతనంగా వెలిసిన బీజాక్షర క్షేత్రాన్ని ప్రముఖ సిని నిర్మాత దిల్ రాజు కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దిల్ రాజు దంపతులు తమ కుమారిడితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ వేద విద్యానందగిరి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. దిల్ రాజు ఆయన సతీమణి నాలుకపై బీజాక్షరాలు రాయించుకున్నారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ కొట్టాల లహరి ప్రవీణ్ కుమార్ దంపతులు, గ్రామస్తులు, యువకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. జనవరి నెలలో గ్రామంలోని విఠలేశ్వర ఆలయాన్ని వచ్చి దర్శించుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా విజయ దశమి వేడుకలు

● పలు గ్రామాల్లో దుర్గాదేవి శోభయాత్రలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అన్ని గ్రామాల్లో విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం పూట గ్రామాల్లోని దుర్గదేవి మండపాలను ప్రజలు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంకాలం ఆయా గ్రామాల్లో స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ అధ్వర్యంలో శమీ పూజలు ఘనంగా నిర్వంచారు.ఈ సందర్భంగా ప్రజలు ఒకరికొకురు బంగారం పంపిణీ చేసుకొని, పండుగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉత్సవ మూర్తులతో గ్రామాల్లో నిర్వహించిన శోభయాత్రలు భక్తులను అలరించాయి. నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన దుర్గమ్మ విగ్రహాలతో ఊరేగింపులు నిర్వహించి, చెరువుల్లో నిమజ్జనం చేశారు.ఉప్లూర్‌లో చెరువు వద్ద మహిశాసురసంహారం కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాల్చిన బాణసంచ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. దుర్గదేవి తొమ్మిది అవతారల్లో చిన్నారులు అకట్టుకున్నారు. కమ్మర్‌పల్లిలో రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు.అన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ అధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహించారు.

అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర

కంఠేశ్వర్ : ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో శ్రీ దుర్గా దేవి సేవా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9రోజుల పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అమ్మ వారి నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం బాసర గంగానది వరకు కొనసాగింది. అనంతరం అమ్మవారి నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు దుర్గాదేవి సేవా ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి, ఇందల్వాయి మండల కేంద్రలతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువై తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న దుర్గామాత (అమ్మవారు) విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భవానీ మాలధారణ భక్తులు దుర్గామాత విగ్రహాలతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అందంగా అలంకరించిన వాహనాల్లో బాసర లోని గోదావరి నదికి, ఇతర చెరువులకు తరలించి అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. దుర్గామాత నిమజ్జన వేడుకల్లో మహిళలు మంగళహారతులతో ముందు నడిచారు. మహిళల దాండియా ఆటలు, భవాని మాలధారణ భక్తుల నృత్యాలతో శోభాయాత్ర కొనసాగింది.

మాక్లూర్ : శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారి నిమర్జన శోభయాత్ర మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కోలాటాలు అందరినీ ఆకర్షించాయి. ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. డప్పుచప్పుళ్ళు, బాణ సంచా పేలుళ్ళతో కుంకుమ చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని బాసర గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.



మాక్లూర్: దుర్గామాత శోభాయాత్రలో దాండియా ఆడుతున్న యువతులు



కమ్మర్‌పల్లి: దుర్గామాత వేషధారణలో చిన్నారులు

అలయ్ బలయ్‌లో ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

దసరా ఉత్సవాల్లో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నాయకులకు కార్యకర్తలకు కలవడానికి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్నూర్ మండలం నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు జుక్కల్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు, స్వామి, పెద్దశక్కర్గ రాంపటేల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
సోమవారం | అక్టోబర్ 14, 2024 | www.navatelangana.com

గల్లగురిగి వేలం రూ.80,001

నవతెలంగాణ-మద్నూర్



హుండిని అందజేస్తున్న కమిటీ స్వాములు

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపం వద్ద ఏర్పాటు చేసిన గల్ల గురిగి వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మేత్రి విట్టల్ స్వామి అనే వ్యక్తి రూ.80,001 రూపాయలకు దక్కించుకున్నట్లు దుర్గామాత నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మండపం వద్ద ఏర్పాటు చేసిన గల్ల గురిగిని లెక్కించకుండా అలాగే వేలంపాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని దుర్గామాత స్వాములు తెలిపారు. ఈ సందర్భంగా వేలంపాటలో గల్ల గురిగిను దక్కించుకున్న వ్యక్తిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దుర్గామాత స్వాములు పాల్గొన్నారు.



కామారెడ్డి: షబ్బీర్ అలీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్



నాగిరెడ్డిపేట్: జంబి చెట్టుకు పూజలు చేస్తున్న పలువురు



లింగంపేట్: పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు



రెంజల్‌లో...

ఘనంగా దసరా వేడుకలు

- ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్న ప్రజలు
- గ్రామాల్లో నెలకొన్న సందడి

నవతెలంగాణ-విలేకరుల బృందం

విజయదశమి వేడుకలను నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆనవాయితీ ప్రకారం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేశారు. దానిని తీసుకొచ్చి ఒకరికొకరు పంచుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ప్రజలు దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాలలో దుర్గామాత మండపాలను ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా మండపాల వద్ద సంస్కృతి కార్యక్రమాలు, అన్నదానాలు, కోలాటలు తదితర వాటితో కోలహాలంగా నిర్వహించారు. అందులో భాగంగా బీబీపేట్ మండలం జనగామ గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి దసరా పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫైర్‌షోను ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడ గ్రామస్తులంతా కలిసి కోలాటాలతో సందడి చేశారు. కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో షమీ పూజ నిర్వహించి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండగను నిర్వహించుకున్నారు. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన షమీ పూజలో మాజీ జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

క్యాంపు కార్యాలయంలో దసరా వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు

మద్నూర్ : దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దంపతులు జుక్కల్ క్యాంపు కార్యాలయంలో తమ సిబ్బంది, నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో కలిసి దసరా వేడుకలు జరుపుకున్నారు. జుక్కల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో విలసిల్లాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు.



మద్నూర్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

మాజీ ఎమ్మెల్యే షిండేకు దసరా శుభాకాంక్షలు..

మద్నూర్ : దసరా వేడుకల్లో భాగంగా ఆదివారం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే ఆదివారం బిచ్కుంద మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అలై బలై కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మద్నూర్ మండలంలోని రజక సంఘం అధ్యక్షులు దేవిదాస్, కమ్మరి సంఘం అధ్యక్షులు పాంచాల్ గోపాల్ వీరితోపాటు మద్నూర్ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పాకల్‌వార్ విజయ్ కుమార్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్..

మద్నూర్ : మండల కేంద్రంలో శనివారం దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జహీరాబాద్ మాజీ ఎంపీ మద్నూర్ ఉమ్మడి మండల నివాసులైన బీబీ పాటిల్ పాల్గొన్నారు. దసరా వేడుకలు ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన దసరా వేడుకల్లో మొదట భాజా భజంత్రీలతో ఆర్య సమాజ్ నుంచి గుర్రపు సవారిపైన మండల కేంద్రంలో ఊరేగింపుగా దసరా ఉత్సవాలు జరిగే ఎల్లమ్మగుట్ట ప్రాంతానికి చేరుకోగా.. ఈ ఊరేగింపులో మాజీ ఎంపీ పాటిల్ నడుచుకుంటూ రావడం విశేషం. వేలాదిగా తరలివచ్చిన జనాలను చూసి ఆర్య సమాజ్ హైదరాబాద్ నుండి వచ్చిన వక్త ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇలా వేడుకలకు ఇంత పెద్దగా జనాలు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. అక్కడే రావణ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఒకరినొకరు జంబి ఆకులతో దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఘనంగా విజయదశమి..

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజయదశమి పండుగ సందర్భంగా ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జంబి ఆకు కోసం అటవీ ప్రాంతానికి వెళ్లారు. పాలపిట్టను చూసి కేరింతలు వేశారు. జంబి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు.

లింగంపేట్ గ్రామంలోని జెండా గల్లీ వద్ద వేద పండితుల కుల సంఘాలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు ఆసక్తితో పాల్గొన్నారు. టపాసులు పేల్చారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని విజయదశమి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జెండావిష్కరణ అనంతరం విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దకాపు సాయన్న, ఎంపీడీవో నరేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు నారాగౌడ్, శబరి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అశోక్, ప్రసాద్‌గౌడ్, రాజు, నగేష్, పోశెట్టి, భవన నిర్మాణ కార్మికులు, ఆయా కులసంఘాల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన నీల గ్రామస్తులు..

రెంజల్ : మండలం నీల గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామస్తులు జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలతో చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. చెడుపై మంచిని సాధించిన శుభ సందర్భంగా గ్రామంలో అందరికీ మంచి జరగాలన్న ఉద్దేశంతో పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్‌లు రఘు, రాఘవేందర్, గంగాకృష్ణ, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని ఆయా గ్రామాల్లో విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రెడ్డిపేట్, ఇసన్నపల్లితో పాటు ఆయాగ్రామాల్లో ప్రతి సంవత్సరం మాదిరిగా విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని, విజయానికి సాంకేతికంగా జెండాలను ఆవిష్కరించారు. ఒకరికొకరు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దుర్గామాత మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాతను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ నృత్యాలతో ఊర చెరువులో నిమజ్జనం చేశారు.

గాంధారి : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో విజయదశమి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన దసరా ఉత్సవాలలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు మాజీ జెడ్పిటిసి సభ్యులు తానాజీరావు , తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజులు, పత్తి శ్రీనివాస్, కామెల్లి బాలరాజ్, గ్రామ పెద్దలు తదితరులు మండల కేంద్రంలో నిర్వహించిన షమీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఎడపల్లి : మండలంలోని మంగల్‌పాడ్, ఎడపల్లి, అంబం(వై.) కుర్నపల్లి, తానాకలాన్, జైతాపూర్, వడ్డేపల్లి, ఎంఎస్సీఫారం, జంలం, బ్రాహ్మణపల్లి, ఏఆర్పి క్యాంప్, బాపునగర్, దుబ్బ తండా, ఎంఎస్సీ ఫారం, నెహ్రూనగర్, తదితర గ్రామాలలో విజయదశమి పండుగను గ్రామప్రజలు, యువకులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. నూతన బట్టలను ధరించి యువకులు పెద్దలు, ఊరదమ్మ దేవుని సమీపంలో గల మైసమ్మ వద్ద గుమ్మడికాయను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామగ్రామాన దసరా వేడుకలు..

సదాశివనగర్ : మండలంలోని ప్రతి గ్రామంలో విజయ దశమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మర్కల్ శివారులోని మల్లన్న గుట్ట వద్ద గల ఆలయంలో పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను భక్తులు భారీగా తరలివచ్చారు. అడ్లూర్ ఎల్లారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు ఏర్పాటు చేశారు. భక్తులు జంబిని పంచుకుని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సదాశివనగర్ : మండల కేంద్రంలో బీసీ ఐక్య వేదిక, ఎస్సీ ఎస్టీ ఆధ్వర్యంలో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దసరా పండగను పురస్కరించుకొని ప్రతి ఏడాది సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గత 8 సంవత్సరాలుగా బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను చూడటానికి గ్రామ ప్రజలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివస్తారు. ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా సాయి లవోల కళాబృందం వారి ఆట, పాటలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా సదాశివనగర్ ఎస్సై బి.రంజిత్ కుమార్, బీసీ ఐక్యవేదిక ప్రెసిడెంట్ బొంబాయి మల్లయ్యను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సభ్యులు బంజా శివకుమార్, దుబ్బాక ఆశన్న, వడ్ల మురళి, పోలబోయిన రాములు, వంకాయల రవి, మాణిక్యం దేవదాస్, నిమ్మల బోయిన గంగాధర్, మద్దెల బాగయ్య, మరికంటి దాకయ్య, కొమ్ము సాయిలు తదితరులున్నారు.



రామరెడ్డి: విజయదశమి శుభాంక్షలు తెలుపుతున్న గ్రామస్తులు



గాంధారిలో...



ఎడపల్లిలో...



సదాశివనగర్: దసరా సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలువురు

దసరా క్రికెట్ ట్రోఫీ క్రీడలు ముగింపు



విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-గాంధారి

దసరా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు రాజులు ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా క్రికెట్ ట్రోఫీ ఆదివారం ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతగా జి.రఘు జట్టు, రన్నర్‌గా లైన్ ప్రశాంత్ జట్టు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, మామ్మాయి సంజీవ్, ఏఎంసీ చైర్మెన్ పరమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, డైరెక్టర్లు సంగాని బాబా, బొమ్మని బాలు, వడ్ల ప్రకాష్, డా.లక్ష్మణ్, గంగి సంతు, రెడ్డిసాయిలు తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యువకులు రాజ్‌కుమార్, తదితరులు మాట్లాడుతూ.. టోర్నమెంట్ స్పాన్సర్‌గా ముందుకొచ్చి అందరిని ప్రోత్సహించిన తూర్పు రాజులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 200ల మంది యువకుల్ని ఒక్కతాటిపైకి తెచ్చి అందరూ కలిసి మెలిసి ఉండేలా, క్రీడలు ఇతర కార్యక్రమాల్లో ఐక్యంగా పాల్గొనేలా చేసిన తూర్పు సృజన్ రాజ్‌కు యువకులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. టోర్నీ ఉత్తమ ప్లేయర్లుగా పీ.ఈ.టి అనిల్ కుమార్, సంతోష్‌గౌడ్, లైన్ ప్రశాంత్ మనీ తేజ్ నిలిచారు.

అన్ని విజయాలు కలగాలి

- జిల్లా ఎస్పీ సింధు శర్మ
- సాయుధ దళ కార్యాలయంలో ఆయుధపూజ
- పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

విజయదశమి సందర్భంగా ప్రజలకు అన్ని విజయాలు కలగాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. కామారెడ్డి జిల్లా సాయుధ దళాల కార్యాలయంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ దుర్గదేవి అమ్మవారి నవరాత్రులలో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతిభద్రల పరిరక్షణలో నేరాల నియంత్రించడంలో జిల్లా పోలీస్ శాఖ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయమని, సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్పి యాకుబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జార్జ్, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది, సాయుధ దళ పోలీసులు, పోలీస్ మోటారు వాహనాల చోదకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆయుధాలకు పూజలు చేసిన ఎస్పీ, పోలీసు సిబ్బంది

భావితరాలకు గుర్తుంటుంది



నాగన్నగారి మెట్ల బావిని సందర్శిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు
- నాగన్నగారి మెట్ల బావి సందర్శన

నవతెలంగాణ-లింగంపేట్

నాగన్నగారి మెట్లబావి భావితరాలకు గుర్తుంటుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో గల చారిత్రాక కట్టడమైన నాగన్నగారి మెట్లబావిని విజయదశమిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్వయంగా కుటుంబ సభ్య సభ్యులైన తండ్రి రాజేశ్వర్ రావు, తల్లి వజ్రమ్మ భార్య ప్రతిమ రావు, కుమారుడు కార్తీక్‌తో కలిసి మెట్ల బావిని సందర్శించారు. మెట్ల బావికి ఉన్న చరిత్రను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మెట్ల బావి భావితరాలకు గుర్తుండిపోతుందన్నారు. చారిత్రక కట్టడానికి తీసుకురావడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. మెట్ల బావికి పర్యాటకుల సందడి మొదలైందన్నారు. చారిత్రక కట్టడం పూర్వ వైభవం తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజు, మాజీ సర్పంచ్ ఏలేటి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వంజరి ఎల్లమయ్య, రఫిక్, దురిశెట్టి అశోక్, ఎంపీడీవో నరేష్, ఎస్ఐ అరుణ్ కుమార్, కౌడ రవి, నగేష్, రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కి విజయదశమి దసరా ను పురస్కరించుకొని రూరల్ నియోజకవర్గంలోని డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తరలివెళ్లి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు గత రెండు రోజులుగా ఎమ్మెల్యే ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ దసరా వేడుకల్లో పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

ఏఎంసి డైరెక్టర్‌ను సన్మానించిన వినయ్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయినేని వెంకటేశ్వర్ రావు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, సోషల్ మీడియా ఇంఛార్జ్ జైల్ సింగ్, హలీం, స్వామి తదితరులు పాల్గొన్నారు.


డైరెక్టర్‌ను సన్మానిస్తున్న వినయ్‌రెడ్డి

1989 బ్యాచ్ విద్యార్థుల అలయ్ బలాయ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో చదివిన 1989 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం దసరా అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదివిన మానిక్ భవన్ పాఠశాలలో కలియతిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు బంగారంగా జమ్మిని ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. యువమిత్ర, యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు యంసాని రవీందర్, చింతల గంగాదాస్, కోశాధికారి మల్లెపూల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మందు, మటన్ షాపుల కిటకిట

నవతెలంగాణ-ఆర్మూర్

దసరా పండగ శనివారం రావడంతో ప్రజలు నాన్ వెజ్ మద్యం ముట్టక కొత్త బట్టలు వేసుకొని పండగను మమ అనిపించారు. కాగా ఆదివారం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం మటన్, చికెన్ షాపులు కిటకిటలాడాయి. సండే కలిసి రావడంతో సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రొద్దున్నే లేచి మటన్ ,చికెన్ ,చాపల మార్కెట్లలో ప్రజలు బారులు తీరారు. మందు కోసం సైతం వైన్స్‌లవద్ద గుమిగూడారు. కాగా దుర్గామాతల నిమజ్జనం ఉండడంతో కొందరు శాఖాహారానికే పరిమితమయ్యారు.

వ్యక్తి అనుమానాస్పదంగా మృతి

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రానికి చెందిన కోలాస సంజీవ్(50) సాంటాపూర్ రోడ్డు శివాజీ విగ్రహం సమీపంలోని కాలువ తూములో అనుమానాస్పదంగా మృతి చెందాడు. భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ సతీష్ పరిశీలించారు. మృతుడి నలుగురు స్నేహితులపై అనుమానం ఉందని భార్య సుమలత తెలపడంతో అనుమానాస్పద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రానికి చెందిన వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై విక్రం వివరాల ప్రకారం.. నూతికట్టు వెంకట్ (60) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం రాత్రి బస్టాండ్ సమీపంలోని నర్సరీ వద్ద గల వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితుడి భార్య సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

'షాదీముబారక్' కోసం ఎదురు చూపులు

- 14 నెలలుగా పెండింగ్
- నిస్పృహలో లబ్ధిదారులు
- కార్యాలయాల చుట్టూ చక్కర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఒకటి కాదు... రెండు కాదు.. ఏకంగా 12,14 నెలలకు పైనే అవుతున్న నేటి వరకు షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఊసేలేదు. నాటినుండి నేటి వరకు డబ్బులు చేతికి అందక ఆశ నిరాశ నిస్పృహలతో లబ్ధిదారులు ఉన్నారు. ఆనాడు దరఖాస్తులు చేస్తున్న నెటి వరకు చెక్కులు అందక పెండింగ్లో ఉండటంతో లబ్దిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. చెక్కులు ఎప్పుడు ఇస్తారో తెలియక నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద లక్షా ఒకవంద పదహారు రూపాయలు వస్తాయనే భరోసాతో అప్పులు చేసి తమ కూతుర్ల పెండ్లిలు చేయగా.. సకాలంలో చెక్కులు అందక అప్పు చేసిన చోట వడ్డీ పెరుగుతోందని పలువురు లాబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులను అడిగితే తమ వద్ద పెండింగ్‌లో ఎలాంటి దరఖాస్తులు లేవని, జిల్లా కేంద్రాలకు పంపించామని, ఇంకా డబ్బులు రిలీజ్ కాలేదని బదులిస్తున్నారు. పాలకులు స్పందించి సకాలంలో చెక్కులు అందేవిధంగా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి కుటుంబీకులకు భారం కావొద్దనే ఉద్దేశ్యంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు శ్రీకారం చుట్టింది. చెక్కుల కోసం తహసీల్దార్ కార్యాలయానికి చెప్పులరిగేలా తిరుగుతున్నా తమ చేతుల్లో ఏమీ లేదని ఏది ఉన్న ఆర్డీవో కార్యాలయంలోనే ఉన్నాయనే సమాధానం లభిస్తుందని పలువురు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తను ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తులను ఎంక్వయిరీ చేసి దరఖాస్తులను అంతా ఆర్డిఓ కార్యాలయానికి పంపించినట్టు తహసీల్దార్ కార్యాలయం నుంచి సమాధానం వస్తుందని, ఆర్డీవో కార్యాలయంలో విచారిస్తే నిధులు వచ్చిన కొద్ది చెక్కులను క్లియర్ చేస్తూ ఉన్నామని, ఇంకొన్ని నిధులు రాక చెక్కులు పెండింగ్లో ఉన్నట్టు చెబుతున్నారని పలువురు తెలిపారు. గతంలో త్వరగానే వచ్చే ఈ షాదీ ముబారక్ డబ్బులు ఇప్పుడు దాదాపు ఏడాది గడిచినా రావడంలేదని మరికొందరు వాపోతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చక కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కొనసాగిస్తామని, లక్ష నుటా పదహారు రూపాయలతోపాటు అదనంగా

అదనంగా ఒక తులం బంగారం అందజేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలల సమయం కావస్తున్నా తులం బంగారం మాట పక్కన పెడితే గతంలోని లక్ష 116 రూపాయలు అందజేసేది ఉండగా ఏడాది కంటే ఎక్కువగా అవుతున్న దృష్టి కేంద్రీకరించకపోవడంతో డబ్బులు రాక లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సకాలంలో చెక్కులు అందకనే నేడు అప్పు

పెరిగిపోయిందని, పెళ్లయిన కొన్ని నెలలోపు ఇస్తే ఇంత అప్పు తమకు కాకపోయేదని లబ్దిదారులు వాపోతున్నారు. మధ్యలో శాసనసభ లోక్ సభ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా చెక్కుల పంపిణీ ఎక్కడి కక్కడ ఆగిపోయింది. ఎన్నికల కోడ్ ముగిసి నెలలు గడుస్తున్న ఇప్పటికీ చెక్కులు పంపిణీ జరగలేదు. గతంలో సైతం చెక్కు క్లియర్ అయిన తర్వాత కూడా సమయానికి లబ్దిదారులకు చెక్కు అందిన తేదీ అయిపోవడంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి.

ఇందల్‌వాయి, డిచ్‌పల్లి మండలాల్లో షాదీముబారక్ చెక్కులు అందడం లేదనే ఆరోపణలు వ్యక్త మవుతున్నాయి. పెండ్లి చేసి దాదాపు 12-14 నెలలవుతున్నా ఇప్పటికీ చెక్కులు రాకపోవడంతో ఎప్పుడు వస్తాయోఅని ఎదురు చూడక తప్పడం లేదు. కట్నం కింద దరఖాస్తులు చేసుకున్న వెంటనే డబ్బులు అందజేస్తామని ప్రకటనలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో షాదీముబారక్ చెక్కులు ఇంకా అందని ద్రాక్షగా మిగిలిపోతుంది. ఈ ఏడాది మధ్యకాలంలో వచ్చిన కొన్ని చెక్కులు మాత్రమే అందజేసి ఇంకొన్నింటికి అందజేయక పోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఆడబ్బులు వస్తాయనే నమ్మకంతో అప్పు చేసి మరీ పెండ్లి చేశామని, ప్రస్తుతం చెక్కు రాకపోవడంతో వడ్డీ పెరుగుతోందని వాపోతున్నారు. జిల్లాలోనూ అక్కడక్కడ ఏడాది పైననే కొన్ని చెక్కులు పెండింగ్లో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికైనా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పెండింగ్లో ఉన్న షాదీముబారక్ చెక్కులను అందజేసే విధంగా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.



చెక్కులు రాగానే అందజేస్తాం
వెంకట్‌రావు, ఇందల్‌వాయి తహసీల్దార్

తహసీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం దరఖాస్తులు, చెక్కులు ఏమీ పెండింగ్లో లేవు. నివేదికను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు పంపిస్తున్నాం. నిధులు వచ్చిన వెంటనే చెక్కులు జనరేట్ అవుతాయి. అవి రాగానే లబ్ధిదారులకు సమాచారం ఇచ్చి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తాం.

ఇంకా రాలేవంటున్నారు..
నసీం బేగం, తిర్మన్‌పల్లి ఇందల్ వాయి.

మా బిడ్డ పెండ్లి చేసి ఏడాది పైనే అవుతుంది.గత 15నెలల క్రితం దరఖాస్తు చేసుకున్న ఇప్పటికీ చెక్కు రాలేదు. చెక్కు వస్తదనే ఆశతో ఎదురుచూస్తున్నాం. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే ఇంకా చెక్కు రాలేదని చెబుతున్నారు. పెండ్లి సమయంలో అప్పు తీసుకొచ్చిన దగ్గర సకాలంలో డబ్బులు కట్టలేక అప్పు పెరుగుతుంది. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవచూపి తొందరగా చెక్కు వచ్చే విధంగా చూడాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

జిల్లాలోని ఆర్మూర్ డివిజన్‌లో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో కొన్ని చోట్ల గందరగోళం నెలకొంది. లక్ష 116 కు గాను ఒక తులం బంగారం ఇవ్వవ లసిందేనని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పేర్కొనడంతో అక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగి గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు లక్ష 116 తో పాటు ఒక తులం బంగారం అందజేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు దరఖాస్తులు చేసుకున్న నాటి నుండి నేటి వరకు పెండింగ్లో ఉన్న చెక్కులన్నింటిని లబ్ధిదారులకు పంపిణీ చేసి అప్పుల బారి నుండి కాపాడాలని పలువురు పేర్కొంటున్నారు.

ఉత్సవాలు వైభవంగా చేపట్టారు..

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

సేవా కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక, కార్యక మాల్లో ఆర్య వైశ్యులు ఎల్ల ప్పుడూ ముందుంటారని, సేవకు మారుపేరు ఆర్య వైశ్యులని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ. .వినాయక నవరాత్రి ఉత్స వాలు, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించి నందుకు అభినందించారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్చాలనే నిర్ణయంపై ఆర్యవై శ్యులు ముక్త కంఠంతో పోరా డాలని పిలుపునిచ్చారు. తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చే పొట్టి శ్రీరాములు పేరు మార్పు చేయడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాంత్రత్యోద్యమంలో పాల్గొన్నారని, అలాంటి జాతీయ నాయ కుని పేరు మార్చడం అనేది స్వాతంత్ర సమరయోధులను, జాతీయ నాయకులను అవమానించడమేనని అన్నారు. కార్యక్రమంలో టిఆర్పి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గుప్తా, ఆర్గజింగ్ సెక్రటరీ దేవతా చంద్రశేఖర్ (చందు), గజవాడ శ్రీనివాస్, ధన్‌పాల్ శ్రీనివాస్, పార్శి మారుతి, మహంకాళి విజయ్, సిద్ధంశెట్టి విజయ్, లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా, పట్టణ సంఘ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్


పాల్గొన్న ఆర్యవైశ్యులు

పలువురికి పరామర్శ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలో అంకాపూర్, మిర్దాపల్లి, దేగాం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదివారం పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

స్వగ్రామానికి గల్ఫ్ కార్మికుని మృతదేహం

- పంపించిన బెహరాన్ తెలుగు కళా సమితి
- ధన్యవాదాలు తెలిపిన కోటపాటి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన ఒడ్డె శంకర్ వారం రోజుల క్రితం బెహరాన్ దేశంలో అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శంకర్ అక్కడ కల్లివిల్లిగా ఉండడం వల్ల ఆయన మృతదేహాన్ని ఇండియాకు పంపడానికి అయ్యే ఖర్చు 2 లక్షల రూపాయల వరకు బెహరాన్ లోని ఇండియన్ ఎంబసీ మంజూరు చేసింది. మృతదేహం ఈనెల 13 న శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంది. స్వగృహానికి పంపడానికి కావాల్సిన అన్ని వివరాలు సమకూర్చి ఎంబసీ అధికారులను ఒప్పించడంలో కీలక పాత్ర పోషించిన బెహరాన్ తెలుగు కళా సమితి నోముల మురళి కీలక భూమిక పోషించారని, ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక " అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోటపాటి చొరవతో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి నల్లవెల్లి గ్రామం వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. ఎన్ఆర్ఐ సెల్ అధికారి చిట్టి బాబుకు కోటపాటి ధన్యవాదాలు తెలిపారు. ఒడ్డె శంకర్ లాంటి కుటుంబాలను ఆదుకోవడానికే ఉద్దేశించి గల్ఫ్‌లాంటి ఏడు దేశాల్లో చనిపోయిన వారికి వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 5.00 లక్షల నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఇతర దేశాలకు కూడా జీఓ ఎంఎస్ నెంబర్ 205 , 206 లను వారికి వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని కోటపాటి నరసింహం నాయుడు వివారించారు.



అన్నదాతల ఆత్మీయ కలయిక కిసాన్ మిలాప్

- తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

అన్నదాతల ఆత్మీయ కలయిక ఈ కిసాన్ మిలాపు అని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సీడ్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతన్నలందరిని ఓకేవేదిక ద్వారా అలాయ్ బలయీ చేసుకునేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉమ్మడి కుటుంబాలు దూరమవుతున్న ఈ రోజుల్లో పిల్లలు విదేశాలలో ఉండడంతో పండుగల సంబరాలు లేకుండా పోతున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, స్నేహపూర్వకంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం అని, గతంలో ఏపీ సీడ్ సారంగాపూర్‌లో ఉండేదని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో ని ప్రభుత్వ సంస్థ ద్వారా రైతులకు విత్తనాలు అందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్మూర్ ప్రాంత రైతాంగం అన్న ఎంతో అభిమానం అని, ఇది రాజకీయ వేదిక కాకపోయినా చెప్పవలసిందేనని తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నో వేల కోట్లు అప్పులు చేసిందని, నెలకు 800 కోట్ల వడ్డీలు కడుతున్నామని, ఆర్థిక పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా ఉన్న ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. 20 రోజుల్లో 18 వేల కోట్ల రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఈ దేశంలో ఎక్కడ లేదని తెలిపారు. రాబోయే యాసంగి పంటకు 500 బోనస్ ఇస్తామని, అప్పట్లో ఎర్రజొన్నల సమస్యలపై ఉద్యమం చేసిన చరిత్ర ఆర్మూర్ ప్రాంత రైతులది అని అన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ సాయి రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, వినయ్‌రెడ్డి, రైతు ఉద్యమ నాయకులు ప్రభాకర్, దేవారం, దేగాం యాదగౌడ్, పల్లె గంగారెడ్డి, మారచంద్రమోహన్, ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న నాయకులు

విజయ హాస్పిటల్ పున: ప్రారంభం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఎదురుగా నూతన హంగులతో ఏర్పాటు చేసిన విజయ హాస్పిటల్స్‌ను ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆస్పత్రి యాజమాన్యం సిబ్బందితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖలీల్ వాడిలో ఆసుపత్రిని సీనియర్ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ వొజ్జల సురేష్ కుమార్, డాక్టర్ పద్మజ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఘనత విజయ హాస్పిటల్స్‌కు ఉందన్నారు. ఇంకా ముస్ముందు విజయ హాస్పిటల్స్ సేవలతోపాటు, తమ పిల్లలతో వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. నరాల సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్, వారి సతీమణి నవజాత శిశు వైద్య సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ వొజ్జల సాధన ద్వారా జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి నరాలకు సమస్యలకు వైద్య చికిత్సలు అందించడం నవజాత శిశువులకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. విజయ హాస్పిటల్స్ యాజమాన్యం, వైద్య బృందం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్, స్థానిక కార్పొరేటర్ మధు తదితరులకు శాలువ, జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రముఖులు, సీనియర్ వైద్యులు, ఆయా ఆస్పత్రుల వైద్యులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | అక్టోబర్ 14, 2024 | www.navatelangana.com

గ్రంథాలయ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు


గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-రెంజల్
నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అంతిరెడ్డి రాజిరెడ్డిని రెంజల్ కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగభూషణంరెడ్డి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీనివాస్, సంజీవ్, తదితరులున్నారు.

రేపు ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ



నవతెలంగాణ-ఎడపల్లి
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగను దసరా పండుగ కంటే ముందు నిర్వహిస్తే.. ఎడపల్లి మండల కేంద్రంలో మాత్రం ఏటా దసరా అయిన తర్వాత ఐదవ రోజున సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం ఈ నెల 15న మంగళవారం ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ పండగకు నిర్వహించనున్నారు. ఇందుకు గానూ గ్రామపంచాయతీ అధికారులతో పాటు స్థానిక గ్రామపెద్దలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా దసరా తర్వాత పౌర్ణమికి ముందు రోజే మంచి రోజులు చూసి పండగను జలపడం ఆనవాయితీగా వస్తుంది.

ఆత్మహత్యలకు అడ్డాగా అశోక్ సాగర్ చెరువు

చెరువులో దూకి ప్రాణాలు తీసుకుంటున్న పలువురు

- రెండు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి రావడంతో సిబ్బందికీ తలనొప్పి
- ఈ చెరువులో చేపలు కొనడం లేదని మత్స్యకారుల ఆవేదన
- సమస్య పరిష్కరించాలని ఇటీవలే ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్న మత్స్యకారులు


చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తింపు కోసం పరిశీలిస్తున్న కుటుంబ సభ్యులు (ఫైల్)



నవతెలంగాణ-ఎడపల్లి
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ సమీపంలో గల బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి పక్కనగల అశోక్ సాగర్ చెరువు ఆత్మహత్యలకు అడ్డాగా మారింది. ఈ ప్రాంతం రెండు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. అశోక్ సాగర్ బోటింగ్ పాయింట్ నుంచి దర్గా వద్ద వరకు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి.. దర్గా ప్రధాన రహదారిపై గల బ్రేకర్ నుంచి మిగతా చెరువు ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. ప్రధాన రహదారి పక్కన అశోక్ సాగర్ చెరువు ఉండడంతో రాకపోకలు నిర్వహించే ప్రయాణికులతో పాటు, ఉమ్మడి జిల్లాలో ఏ గ్రామంలోనైనా కుటుంబ కలహాలు జరిగితే మనస్థాపం చెందిన వారు అశోక్‌సాగర్ చెరువులో దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో ఈ ఘటనలు రెండు పోలీస్ స్టేషన్ మధ్య అశోక్ సాగర్ చెరువు ఉండడంతో అటు రూరల్ పోలీసులకు ఎడపల్లి పోలీసులకు తలనొప్పిగా మారింది. ఈ ఆత్మహత్య జరిగినా.. రెండు పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లాల్సిందే. మృతదేహాన్ని సిబ్బంది నిర్ధారణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఇటీవల నిజామాబాద్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి అశోక్ సాగర్ చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంటే అటు నిజామాబాద్ రూరల్ పోలీసులు, ఇటు ఎడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుని ఐడి కార్డులు ప్రూఫ్ ఉండడంతో నిజామాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తిగా ఎడపల్లి పోలీసులు గుర్తించారు. చెరువులో ఎవరు ఎప్పుడు దూకుతారో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. దీంతో ఈ రెండు పోలీస్‌స్టేషన్‌ల సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

ఈ సమస్యపై ఎమ్మెల్యేకు వినతి..
ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఆత్మహత్యలు చేసుకోవడం రోజురోజుకు పెరుగుతూ ఓ ప్రధాన సమస్యగా మారింది. ఈ చెరువులో చేపలు పట్టే మత్స్యకారుల వద్ద ప్రజలు చేపలు కొనుగోలు చేయకపోవడంతో ఎన్నో నష్టాలు ఏర్పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మత్స్యకారులు చేపల విడుదల కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులు ఈ సమస్యపై స్పందిస్తూ, సంబంధిత అధికారులకు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరుతూ చెరువులో జరిగే ఆత్మహత్యలు, అక్కడి మత్స్యకారుల ఆర్థిక స్థితిని కూడా ప్రభావితం చేస్తున్నాయని స్థానిక మత్స్యకారులు చెరువులో చేపలు పట్టడంలో ఆసక్తి చూపించడం లేదని, ఈ పరిస్థితి వారి జీవనాధారంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని గ్రామంలో ఈ పరిస్థితిని మార్చడానికి పగడ్బందీ ప్రణాళిక అవసరమని, చాలామంది ఈ చెరువు వైపు వచ్చి తమ ప్రాణాలను తీసుకుంటున్నారని మత్స్యకారులు అంటున్నారు. సంబంధిత అధికారులకు మత్స్యకారులు, గ్రామస్తులు చెరువు చుట్టూ కంచె నిర్మాణం చేయాలని, అలాగే రహదారి వైపు చెరువులోకి అపరిచితులు ఎవరూ రాకుండా ఉండటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వినతినిచ్చారు. తద్వారా ఆత్మహత్యలను తగ్గించడంలో సహాయపడతాయని కోరుతున్నారు. చెరువు కట్ట మధ్యలో నుంచి బోధన్ మార్గంలో ఎడపల్లి పోలీస్‌స్టేషన్, నిజామాబాద్ మార్గంలో ఆరవ పట్టణ పోలీస్ స్టేషన్‌ల పరిధి ఉన్నది. ఈ విషయంలో ఈ ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది సరిగ్గా చర్యలు తీసుకోవడం లేదని పోలీస్ సిబ్బంది చెరువు వైపు తక్కువగా దృష్టి పెడుతున్నారని, ఈ కారణంగా ఆత్మహత్యలు తగ్గడం లేదని ఇకనైనా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు, సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కర మార్గం ఏర్పాటు చెయ్యాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు నిరాశ

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్



నవతెలంగాణ-వర్ని
వర్ని ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపికలో నూతన పాలకవర్గంలో అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు ఏఎంసీ డైరెక్టర్ నియామకంలో చోటుదక్కలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సురేష్ బాబాను, వైస్ చైర్మన్ లక్ష్మణ్‌ను నియమించిన విధానం మాత్రమే కార్యకర్తలను గుర్తించిన విధానం కనబడిందని తెలిపారు. మిగతా కొందరు డైరెక్టర్ల నియామకంలో అధిష్టానం పెద్దలు అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించలేదని వివరించారు. ప్రధానంగా చందూర్ మండలం నుంచి డైరెక్టర్ నియామకంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు.. కొన్ని ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలను అధిష్టానం, నియోజకవర్గ ప్రధాన నాయకులు గుర్తించకపోవటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుంచైనా అధిష్టానం, నియోజకవర్గం ప్రజాప్రతినిధులు కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని తెలిపారు.

బాన్సువాడ రూరల్ సీఐగా రాజేశ్



నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)
బాన్సువాడ రూరల్ సీఐగా రాజేశ్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణగౌడ్ బదిలీపై వెళ్ళగా ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న సాజిద్ అలీని నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం సాజిద్ అలీ నియామకంపై పలువురు నేతలు అభ్యంతరం తెలిపారు. దీంతో ఆయన పోస్టింగ్ ఉత్తర్వును రద్దు చేశారు. హైదరాబాద్ సీఐడీ కార్యాలయంలో పనిచేస్తున్న రాజేశ్‌ను నియమించారు. బాధ్యతలు చేపట్టిన సీఐ రాజేశ్‌ను వివిధ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది, పలువురు కలిసి స్వాగతం పలికారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మండల పరిధిలోని మాచాపూర్ గ్రామంలోని బిబిఆర్ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో దసరా ఉత్సవాలలో భాగంగా లక్కీడ్రా ద్వారా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషాగౌడ్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, రాజమోహన్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్, నాగం గోపికృష్ణ, వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్


మాట్లాడుతున్న నన్నేసాబ్

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)
రుద్రూర్ మండల కేంద్రంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న సీపీఐ(ఎం) మహాసభను జయప్రదం చేయాలనీ ఆ పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు ఏండ్ల కాలములో పార్టీ చేసిన పోరాటాలను, ఉద్యమాలను సమీక్షించి.. భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకుంటామని తెలిపారు. ఏరియా మహాసభకు జిల్లా సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా నాయకులు హాజరు అవుతారని అన్నారు. ఆరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీని కలిసిన నారెడ్డి మోహన్ రెడ్డి


షబ్బీర్‌అలీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి
ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యలపై ప్రతినిత్యం ప్రజల్లో ఉండి పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు తెలిపారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకూ భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని షబ్బీర్ అలీ సూచించినట్లు మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిరుద్‌రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునికి, గ్రంథాలయశాఖ అధ్యక్షునికి ఎమ్మెల్యే ఘన సన్మానం

నవతెలంగాణ-మద్నూర్
జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ చంద్ర కాంత్‌రెడ్డిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సన్మానించారు. ఈ సందర్భంగా వారు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర


ఎడపల్లి : దుర్గాదేవి శోభాయాత్ర


శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

నవతెలంగాణ-రెంజల్/ఎడపల్లి/గాంధారి
మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో దేవి దుర్గామాత శోభాయాత్రను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా వివిధ పూజలందుకున్న దుర్గామాతను నిమజ్జనం చేయడానికి మహిళలు మంగళహారతిలో స్వాగతం పలుకగా గ్రామంలోని ప్రధాన వీధులగుండా శోభయాత్రను నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయంతో ఈ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఎడపల్లి : మండలంలోని ఎడపల్లి, మంగల్‌పహాడ్, కుర్నాపల్లి, జానకంపేట్, తానా కలాన్, పోచారం, జైతాపూర్, అంబం.వై, వడ్డేపల్లి తదితర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా దేవి మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వాహించారు. అలాగే ఈ గ్రామల్లో దుర్గాదేవి శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

గాంధారి : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గత తొమ్మిది రోజులుగా విశేషంగా పూజలు అందుకున్న అమ్మవారిని ఆదివారం నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో గల దుర్గాయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి శోభాయాత్రలో చేస్తున్న దాండియా నృత్యాలు చిన్నారుల కోలాటం తదితర కార్యక్రమాలు మండల ప్రజలను అమితంగా ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలో శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది.


రెంజల్‌లో..


గాంధారిలో..

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-లింగంపేట్
మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన యువకుడు మెట్టు శేఖర్ అనే యువకుడు కొన్ని రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆదివారం పరామర్శించారు. నల్లమడుగు స్వగ్రామంలో మృతిని ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చారు. చేతికొచ్చిన కొడుకు మృతిచెందడంతో ఆ వృద్ధ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. దీంతో మాజీ ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అండగా తానుంటానని భరోసానిచ్చాడు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని నీలా గ్రామానికి చెందిన మహమ్మద్ అనే వ్యక్తికి సీఎం సహాయనిధి చెక్కును అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్ పేర్కొన్నారు. నిరుపేదల కోసం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి చెక్కును అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సోక్కుల సాయిలు, జి.సాయిరెడ్డి, గంగాకృష్ణ, ఎమ్మెల్యే రాజు, కార్తీక్, గడ్డం రామచందర్, గోసుల గంగాకిషన్, సాయినాథ్, అలీముద్దీన్, కరీం, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు

నవతెలంగాణ-వర్ని
విజయ దశమి పండగను పురస్కరించుకొని చందూర్ మండల కేంద్ర నాయకులు, లక్ష్మపూర్ గ్రామ నాయకులు, ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బాన్సువాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుకు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. జంబీ ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యారం అశోక్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మపూర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఘనపూర్ నాయకులు గైని సాయిలు, ఇందూర్ సాయిలు, గుని బాలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.